క్లుప్తంగా

స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి

నూజెండ్ల: స్వచ్ఛ గ్రామాల కోసం ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్ సూచించారు. మండల కేంద్రమైన నూజెండ్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జడ్పీటీసీ జడ్డా సుబ్బులు జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్, సొసైటీ అధ్యక్షులు బచ్చు అంజిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాల ద్వారా స్వచ్ఛ గాలిని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈవో సత్యనారాయణ, రవిచంద్ర, సాక్షర భారత్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య గంగినేని ఆంజనేయులు, సర్పంచ్ వెంకటస్వామి, సూరిబాబు పాల్గొన్నారు.

ఇర్లపాడులో మెగా ఉచిత వైద్య శిబిరం

నాదెండ్ల: ఇర్లపాడు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం చిలకలూరిపేట స్వచ్ఛంద సేవాసంస్థ వికాస్ఇండియా నెట్‌వర్త్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గుంటూరు కేఎం ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ వంశీధర్, స్వస్తిక్ హాస్పటల్ ఫిజీషియన్ డాక్టర్ బి.శ్రీనివాస్ పాల్గొని 200 మంది రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. 20 మందిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమాలను మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, చిలకలూరిపేట యువజన విభాగం అధ్యక్షుడుకందుల శ్రీకాంత్, సంస్థ సిస్టర్లు జ్యోతి, లవీన పర్యవేక్షించారు.

డివిజన్‌స్థాయి స్కూల్ గేమ్స్‌కు నాదెండ్ల విద్యార్థులు

నాదెండ్ల: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయిలో జరిగిన పలు రకాల పోటీల్లో మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి డివిజన్‌స్థాయికి ఎంపికయ్యారు. బాలుర విభాగం వాలీబాల్‌లో ఎం.వంశీ, జె. దిలీప్, రాంకుమార్, కె.గౌతమ్, కబడ్డీలో జాన్‌వెస్లీ, రామ్‌కుమార్, బాలికల విభాగం ఖోఖోలో వై. అనూష, పి.రోహిణి, నీలిమ, ఎన్.లిఖిత, కె.శ్రీలేఖ, వి.కోమలి, వెంకటసాయి, దీక్ష, పుష్ప, డి.దివ్య, హేమశ్రీ ఎంపికయ్యారు. విజేతలను హెచ్‌ఎం నిర్మల, పీడీ హనిమిరెడ్డి, పీఈటీ అమీర్‌హుస్సేన్ అభినందించారు. డివిజన్‌స్థాయిలో సత్తాచాటి పాఠశాలకు మంచి పేరు తేవాలని హెచ్‌ఎం నిర్మల కోరారు.

జేఎన్‌టీయూలో ఇంటరాక్షన్ డే వేడుకలు

నరసరావుపేట రూరల్: జేఎన్‌టీయూ నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటరాక్షన్ డే వేడుకలు 2కే25ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎస్.కిషోర్‌బాబులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ కోసం శ్రమించాలన్నారు. సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. నూతనంగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నా యి. ఆట, పాటలతో విద్యార్థులు సందడి చేశా రు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శారీరక విద్య విభాగాధిపతి డాక్టర్ జీపీ రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వైద్య విద్య-వైద్యం దూరం చేసే కుట్ర

- కూటమి కుట్రలో భాగమే ప్రైవేటీకరణ
- ఆరోపించిన వైఎస్సార్ సీపీ నాయకులు
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ
- వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం
- పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు


కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

నరసరావుపేట రూరల్: మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పజెప్పడం ద్వారా వైద్య విద్య, వైద్యం పేదలకు అందనంత దూరం పోతుందని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటప్పకొండ రోడ్డు ఎస్‌ఎస్‌సీ కళాశాల సమీపంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ శనివారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుజ్జర్లపూడి ఆకాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు జి. గాబ్రియేల్, పాలపర్తి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కందుల ఎజ్రా, విద్యార్థి విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుతోళ్ల వేణుమాధవ్, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు ఫణీందర్ రెడ్డి, విద్యార్థి విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ బూదాల కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు.

ప్రతీ జిల్లాకు మెడికల్ కాలేజీ తెచ్చిన ఘనత జనన్నదే

ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలను మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని ప్రారంభించారని వివరించారు. చంద్రబాబు తన అనుచరులకు లక్షల కోట్లు విలువైన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టేందుకు పీపీపీ మోడల్ తీసుకువచ్చారని విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తే పేద, మధ్యతరగతి ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ సేవలు దూరమవుతాయని తెలిపారు. దీని ద్వారా ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం కల్పించినట్టు అవుతుందని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన సంస్థలను ప్రైవేటుకు అప్పగించడం రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కుపై దాడిగా అభివర్ణించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రభుత్వ చర్యలను అడ్డుకునేందుకు కోటి సంతకాల కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని వివరించారు. ప్రభుత్వ మెడలు వంచి ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు.

చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ విభాగాల అధ్యక్షులు వీరే



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దిగువ పేర్కొన్న వారిని వివిధ హోదాల్లో నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

మున్సిపల్ వివిధ విభాగాల అధ్యక్షులు

యూత్ వింగ్‌కు దేవిరెడ్డి వంశీ, మహిళా విభాగంకు కంచర్ల సునీత, బీసీ సెల్ గుడికందుల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ బండారు వీరయ్య, ఎస్టీ సెల్ పట్లవతు నరసింహానాయక్, మైనార్టీసెల్ సయ్యద్ జమీర్, క్రిస్టియన్‌మైనార్టీసెల్‌కు పానుగుపాటి మోషే, విద్యార్థి విభాగానికి షేక్ ఆసీఫ్, మున్సిపల్ వింగ్‌కు షేక్ కరిముల్లా నియమితులయ్యారు. అలాగే వలంటీరు విభాగ అధ్యక్షులు సయ్యద్ ఆలి, ఆర్‌టీఐ వింగ్‌కు తుపాకుల భాగ్యరాజ్, వాణిజ్య విభాగంకు షేక్ హమద్, వీవర్స్ వింగ్‌కు బిత్ర నాగ ఆంజనేయులు, వైఎస్ఆర్‌టీయూసీ అధ్యక్షులుగా షేక్ ఫరీద్ మేస్త్రి, అంగన్‌వాడీ వింగ్‌కు షేక్ మీరాభి, కల్చరల్ వింగ్‌కు కావల దినేష్, సోషల్ మీడియా వింగ్‌కు షేక్ రియాజ్, దివ్యాంగుల విభాగంకు పుల్లగూర దాసు, ఇంటలెక్చువల్ ఫోరంకు కొండవీటి ఆంజనేయులు, బూత్ కమిటీ వింగ్‌కు చెన్నంశెట్టి రాజ, పబ్లిసిటీ వింగ్‌కు ధమ్ము రంజిత్‌కుమార్‌ను అధ్యక్షులుగా నియమితులయ్యారు.

చిలకలూరిపేట మండలం..

యూత్ వింగ్ అధ్యక్షులుగా బొల్లు శ్రీకాంత్, మహిళా విభాగంకు నలమల మరియమ్మ, రైతు విభాగంకు షేక్ కారుచోల మీరుబుడే, బీసీసెల్‌కు యనపరల కామేశ్వరరావు, ఎస్సీ సెల్‌కు నలమల సుబ్బారావు, ఎస్టీ సెల్‌కు బోగం కోటి, మైనార్టీసెల్‌కు షేక్ మౌలా, క్రిస్టియన్ మైనార్టీసెల్‌కు జమ్మల మడక ఆదిబాబు నియమితులయ్యారు. విద్యార్థి విభాగానికి యనపర్ల పోలురాజు, పంచాయతీరాజ్ వింగ్‌కు కంభంపాటి మహేష్, ఆర్‌టీఐ వింగ్‌కు షేక్ ఇస్మాయేల్ జబిరుల్లా, వలంటీర్ల వింగ్‌కు పాటిబండ్ల శ్రీహర్ష, వాణిజ్య విభాగంకు చప్పిడి బాలస్వామి, వీవర్స్ వింగ్‌కు గుంటి రామకోటేశ్వరరావు, వైఎస్సార్‌టీయుసీకి యాటగిరి వీరాంజనేయులు, అంగన్‌వాడీ వింగ్‌కు షేక్ ఫైజున్, కల్చరల్ వింగ్‌కు దేగల ప్రకాష్, సోషల్‌మీడియా వింగ్‌కు షేక్ షబ్బు, దివ్యాంగుల విభాగానికి ఉయ్యా ల నాగేశ్వరరావు, ఇంటలెక్చువల్ ఫోరంకు మార్పు నాగేంద్రబాబు, బూత్ కమిటీ వింగ్‌కు సీలి నాగార్జున, పబ్లిసిటీ వింగ్‌కు యంపరాల కాటంరాజు నియమితులయ్యారు.

నాదెండ్ల మండలం...

యూత్ వింగ్‌కు జొన్నలగడ్డ చందు, మహిళా విభాగంకు పొదిలి శివపార్వతి, రైతు విభాగంకు చల్లా పుల్లారెడ్డి, ఎస్సీసెల్‌కు గోళ్లముడి మహేష్, ఎస్టీ సెల్‌కు మేడా శ్రీనివాసరావు, మైనార్టీసెల్‌కు షేక్ జానిబాష, క్రిస్టియన్‌మైనార్టీసెల్‌కు రవినూతల రవిబాబు, విద్యార్థి విభాగానికి గారపాటి కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ వింగ్‌కు గుడిపూడి మహేష్, ఆర్‌టీఐ వింగ్‌కు యామర్తి రాజేష్, వలంటీర్ల వింగ్‌కు దొండపాటి గంగాధర్, వాణిజ్య విభాగంకు కోట సీతారామరాజు, వీవర్స్ వింగ్‌కు కొంద్రు శేషయ్య, వైఎస్సార్‌టీయుసీకి బొజ్జా మహేష్, అంగన్‌వాడీ వింగ్‌కు షేక్ మీరాభి, కల్చరల్ వింగ్‌కు గంగినేని అప్పారావు, సోషల్ మీడియా వింగ్‌కు అన్నలదాసు ప్రసాదు, దివ్యాంగుల విభాగంకు చిన్నం దేవయ్య, ఇంటలెక్చువల్ ఫోరంకు బుర్రా అరుణ్‌బాబు, బూత్ కమిటీ వింగ్‌కు గుండికందుల శ్రీనివాసరావు, పబ్లిసిటీ వింగ్‌కు ఉయ్యూరు చిన్నపరెడ్డి నియమితులయ్యారు.

యడ్లపాడు మండల విభాగాల అధ్యక్షులు

రైతు విభాగంకు అలోకం లక్ష్మీనారాయణ, బీసీ సెల్‌కు యంపరాల నరేంద్ర, ఎస్సీ, సెల్‌కు వలేటి ఉదయకిరణ్, ఎస్టీ సెల్‌కు మల్లవరపు నాగమల్లేశ్వరరావు, మైనార్టీసెల్‌కు పటాన్ రెహమాన్, క్రిస్టియన్ మైనార్టీసెల్‌కు జడ పెదతిరుపతయ్య, విద్యార్థి వింగ్‌కు మామిడి సాల్మన్, పంచాయతీరాజ్ వింగ్‌కు దండు రామారావు, ఆర్‌టీఐ వింగ్‌కు చెట్టు అక్కయ్య, వాణిజ్య విభాగంకు పల్లెపోతు శ్రీహర్ష, వీవర్స్ వింగ్‌కు పుల్లగూర వీరాస్వామి, వైఎస్సార్‌టీయూసీకి దేరంగుల అంకమ్మబాబు, కల్చరల్ వింగ్‌కు గల్లా వెంకటరావు, సోషల్ మీడియా వింగ్‌కు పల్లపు శివకృష్ణ, దివ్యాంగుల విభాగంకు కలువ ఆంజనేయులు, ఇంటలెక్చువల్ ఫోరంకు వెంగలశెట్టి అప్పారావు, బూత్ కమిటీ వింగ్ అధ్యక్షులుగా పంజా మహబూబ్ నియమితులయ్యారు.

వాలీబాల్ పోటీలకు తేదీలు ఖరారు

- నరసరావుపేట డివిజన్‌స్థాయిలో నిర్వహణ
- అండర్-14, అండర్-17 విభాగాల్లో పోటీలు


సొలస జెడ్పీహైస్కూల్ క్రీడా మైదానం

యడ్లపాడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నరసరావుపేట డివిజన్‌స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు అధికారులు తేదీ ఖరారు చేశారు. మండలంలోని సొలస గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానం వీటిని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈనెల 8వ తేదీన మండల స్థాయి క్రీడాపోటీలను ఇదే హైస్కూల్ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో డివిజన్‌స్థాయి పోటీలకు కూడా ఇక్కడే నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. డివిజన్‌స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ఈనెల 22వ తేదీన (బుధవారం) ఉదయం 10 గంటలకు సొలస జెడ్పీ హైస్కూల్ మైదానంలో ప్రారంభం అవుతాయని తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా అండర్-14, అండర్-17 విభాగాలల్లో బాలబాలికలకు వేర్వేరుగా ఈ పోటీలు, ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు.

ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు రాజకీయ, విద్యాశాఖ ప్రముఖులు హాజరు కానున్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ, డీవైఈవో షేక్ మాహబూబ్‌సుభాని, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శులు పద్మావతి, సురేష్ పాల్గొననున్నారు. అలాగే యడ్లపాడు ఎంఈవో-1, 2 ఎం.నాగరత్నం, ఎం.అరుణకుమారి, క్లస్టర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కేవీ రామిరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు రానున్నట్లు వెల్లడించారు.

వీరబ్రహ్మాచారి మరణం పార్టీకి తీరనిలోటు



శావల్యాపురం: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు బెజవాడ వీరబ్రహ్మాచారి (76) హైదరాబాదు వైద్యశాల్లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. మండలంలోని వేల్పూరు గ్రామానికి బెజవాడ వీర బ్రహ్మాచారి భౌతికకాయాన్ని వినుకొండ నుంచి స్వగ్రామం వరకు అంతియ యాత్ర నిర్వహించి అనంతరం శనివారం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈసందర్భంగా మాజీఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ బ్రహ్మాచారి మరణం పార్టీకి తీరనిలోటని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బోడెపూడి వెంకటేశ్వర్లు (కొండలు) ఎంపీపీ ముండ్లమూరి అనిల్‌కుమార్ సుహాసిని, మాజీ జెడ్పీటీసీ స్వర్ణాల వెంకటరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, మాజీ ఎంపీపీ గుత్తా కోటేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సంద్రపాటి చలపతిరావు, వైఎస్సార్ సీపీ నేతలు భీమని అంకారావు, ఎంపీటీసీ సభ్యులు దేవన బోయిన పోతురాజు, తదితరులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

భావప్రకటనా స్వేచ్ఛ హరించటం అప్రజాస్వామికం

చిలకలూరిపేటలో జర్నలిస్టుల నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

చిలకలూరిపేట: భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేలా పోలీసులు వ్యవహరించటం అప్రజాస్వామికమని ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ షేక్ జిలాని విమర్శించారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు, సాక్షి పత్రికపై ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శనివారం చిలకలూరిపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఎడిటర్ స్థాయి వ్యక్తిని గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు వేధించటం పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడమేనని విమర్శించారు. ఎడిటర్ స్థాయి వ్యక్తిని వేధిస్తే కింది స్థాయి జర్నలిస్టులు భయపడి ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాయకుండా ఉంటారనే భావంతోనే ఇలాంటి చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటకు రాకుండా జర్నలిస్టుల గొంతు నొక్కడమే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయించటం అప్రజాస్వామికమైన చర్య అని ఖండించారు.

అనంతరం తహసీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అన్నలదాసు శేషగిరి, షేక్ అబ్దుల్ సత్తార్, సభ్యులు కాట్రు శ్రీనివాసరావు, షేక్ హసన్‌వలి, మలాల కోటేశ్వరరావు, వి. శ్రీధర్, సీహెచ్ విజయ్, మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం

టూటౌన్ సీఐ హైమారావు

నరసరావుపేట ఈస్ట్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని రెండవ పట్టణ సీఐ హైమారావు తెలిపారు. చీరాల 23 ఆంధ్రా బెటాలియన్ అధికారుల ఆదేశాల మేరకు శనివారం ఎన్‌సీసీ క్యాడెడ్స్ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఎస్‌కెఆర్‌బీఆర్ కళాశాల, పీఎన్‌సీ అండ్ కేఆర్, ఏంఏఎం ఫార్మసీ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ హైమారావు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి స్వచ్ఛ ఆంధ్రలో పాల్గొనటంతో పాటు తమ నివాస ప్రాంతాలలో ప్రచారం చేయాలని సూచించారు. మోటార్ సైకిల్ వినియోగం తగ్గించి మొక్కలను పెంచటం ద్వారా వాయు కాలుష్యం అరికట్ట వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ బెటాలియన్ సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, హవల్‌దార్ షంషేర్‌సింగ్, ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.వి.నాగిరెడ్డి, ఎన్‌సీసీ అధికారులు మేజర్ వై.అంజిరెడ్డి, మేజర్ బీఎస్‌ఆర్‌కె రాజు, కేర్‌టేకర్ ఆఫీసర్ వై.రామకృష్ణ, జె.శంకర్ పాల్గొన్నారు.

సూర్యఘార్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ఏఈ నటరాజ్



శావల్యాపురం: కేంద్ర ప్రభుత్వ సారధ్యంలో అమలు చేస్తున్న పథకాలు సూర్య ఘార్, జీఎస్టీ తగ్గింపులపై విద్యుత్ అధికారులు సిబ్బంది ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యుత్‌శాఖాధికారి జవ్వాజి నటరాజ్ పాల్గొని మాట్లాడుతూ సూర్యుడు శక్తితో సోలార్ పలకలు తయారి అయ్యే విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు తద్వారా విద్యుత్ బిల్లులు ఆదా చేయటానికి దోహదపడుతుందన్నారు. ప్రకృతి కాలుష్యా నివారణ అందరు సహకరించాలన్నారు. విద్యుత్ సోలార్ పలకలు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయు 3 కిలో వాట్స్ రూ.78 వేల రాయితీను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఉందన్నారు. ఈకార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు నెల్లూరి ఏడుకొండలు, బొడ్డుపల్లి అప్పారావు, లైన్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ కబడ్డీ జట్టుకు వాగ్దేవి విద్యార్థిని


ఆదిలక్ష్మిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మహిళా కబడ్డీ జట్టుకు వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థిని కె.ఆదిలక్ష్మీ ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ కపలవాయి రాజేంద్రప్రసాదు శనివారం తెలిపారు. తమిళనాడులో ఈనెల 27 నుంచి 31వ తేది వరకు జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల మహిళా కబడ్డీ పోటీలలో పాల్గొనే ఏఎన్‌యూ జట్టుకు ఆదిలక్ష్మీ ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. కళాశాల కార్యదర్శి రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, పీడీ డాక్టర్ రాజామెర్సిన్ బాబు తదితరులు ఆదిలక్ష్మిని అభినందించారు.

స్కూల్‌గేమ్స్ వాలీబాల్ జట్టులో...

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-19 స్కూల్‌గేమ్స్ జిల్లా బాల బాలికల జట్టులో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానం సాధించినట్టు కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. బాలికల జట్టులో కొలకలూరి అనూహ్య, బాలుర జట్టులో దోసపాటి అనిల్ స్థానం సాధించి ఈనెల 31వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో పల్నాడు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

మంచినీటి పథకాల నిర్వహణలో శ్రద్ధ చూపాలి

ఎంపీపీ మేడం జయరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ మేడం జయరామిరెడ్డి

నూజెండ్ల: గ్రామల్లో రక్షిత మంచినీటి పథకాల నిర్వహణకు నిధులు కొరత లేకుండా ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని ఎంపీపీ మేడం జయరామిరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య వాడి-వేడి చర్చలు జరిగాయి. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్‌రాజు మాట్లాడుతుండగా గ్రామాల్లో పథకాలు నిర్వహణ నిలిచిపోయిందని నిధులు కావాలంటే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తేవడానికి కృషి చేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్ నిలదీశారు. నిధుల కొరత పేరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దన్నారు. అనంతరం ఎంపీపీ మేడం జయరామిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. గ్రామాల్లో పథకాలపై అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జడ్డా సుబ్బులు, సొసైటీ అధ్యక్షులు బచ్చు అంజిరెడ్డి, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై జర్నలిస్టులు గళమెత్తాలి



నాదెండ్ల: సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే జర్నలిస్టులు ప్రజా సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని గోల్కొండ గ్రూపుసంస్థల చైర్మన్, విద్యాదాత నడికట్టు రామిరెడ్డి చెప్పారు. చిరుమామిళ్ళ రామిరెడ్డి అతిథి గృహంలో శనివారం ఏపీయూడబ్ల్యూజే వార్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం జర్నలిస్టు ప్రతినిధులు రామిరెడ్డిని శాలువాలతో సత్కరించారు. చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గిరి, సతార్, కాట్రు శ్రీనివాసరావు, వెంకటరావు, నారాయణస్వామి, కిషోర్, నాగయ్య, శివబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో చేరండి

నరసరావుపేట ఈస్ట్: శారీరక, మానసిక ఒత్తిడిని జయించి జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందని పలువురు తెలిపారు. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో శనివారం 2025-26 విద్యా సంవత్సరానికి నూతనంగా ఎన్‌సీసీలో చేరే విద్యార్థులకు దేహ ధారుడ్య పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ సర్టిఫికెట్‌తో విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో 23 ఆంధ్రా బెటాలియన్ సుబేదార్ మేజర్ నజీర్ అహమ్మద్, హవల్‌దార్ షంషేర్‌సింగ్, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ బిఎస్‌ఆర్‌కె రాజు తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో మార్మోగిన అయ్యప్పనామస్మరణ

నాదెండ్ల: గణపవరం గ్రామం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శనివారం సుమారు 400 మందికి పైగా అయ్యప్ప మాల ధరించిన భక్తులు శబరిమలైకు పయనమయ్యారు. ముందుగా ఆలయాల వద్ద అయ్యప్పస్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఇరుముడులు ధరించి ప్రత్యేక వాహనాలు, రైళ్ళలో శబరిమలకు బయలుదేరారు. గణపవరం కుప్పగంజివాగుకు సమీపంలో ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో గురుస్వామి పి.శ్రీనివాసరావు పీఠం ఆధ్వర్యంలో మాలాధారులు ఇరుముడులు ధరించారు.

వేతన బకాయిలు చెల్లించండి

నాదెండ్ల: కరోనా సమయంలో తమకు రావాల్సిన వేతన బకాయిలు ఇప్పించాలని నాదెండ్ల మండల తహసీల్దార్ కుటుంబరావును రెవెన్యూ సహాయకులు కోరారు. శనివారం నూతనంగా విధులు చేపట్టిన కుటుంబరావును మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిపై స్పందించిన కుటుంబరావు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా లేఖరాసి వేతన బకాయిలు వచ్చేలా చేస్తానని చెప్పారు.

పరిష్కరించకుంటే సమ్మె తప్పదు



చిలకలూరిపేట: మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మె తప్పదని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ 3వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని శనివారం మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబును ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలసి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో చెంచయ్య, అంజయ్య, దాసరి వరహాలు, చెరుకుపల్లి నిర్మల, బి.శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.